విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలాలు, జిల్లాలు, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూలై 01 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 260

# తెలంగాణలో ప్రమాదంపై

## ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం

**అమరావతి, జూన్ 30:** తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ -ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.ప్రమాదంపై ప్రధాని మోదీ ట్వీట్'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ



సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడం మూలంగా చోటు చేసుకున్న ఈ పరిశ్రమలో గాయపడ్డవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికీ, ఇతర క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్ చేశారు.

# తెలంగాణ రైజింగ్

## 2047 టార్గెట్‌తో ముందుకు

**హైదరాబాద్.** తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి పది శాతం అందేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. మధ్యకాలిక లక్ష్యంగా 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఏం చేయాలన్న దానిపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఓ రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకుంది.ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్..తెలంగాణకు గ్రోత్ ఇంజన్ అయిన హైదరాబాద్ సిటీని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ రెడీ డేటా సెంటర్లకు, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాలకు గ్లోబల్ సెంటర్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఇందుకోసం అవసరమైన రీతిలో హైదరాబాద్ సిటీలో మౌలిక సదుపాయాలను పెద్దఎత్తున కల్పించాలని భావిస్తోంది. అంతేకాకుండా, హైదరాబాద్‌లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం చేయాలని తీర్మానించుకుంది. 3వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ.మూడు వేల ఎకరాల్లో అంతర్జా తీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు. ఇందులో సిటీ, స్పోర్ట్స్ సిటీ, లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీ, ఫార్మా సిటీ వంటివి భాగంగా ఉంటాయి. ఇది ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, లండన్, టోక్యో నగరాలతో పోటీపడేలా, కాలుష్యరహిత,



కార్బన్-జీరో నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే సబర్మతి, నమామి గంగే ప్రాజెక్టుల తరహాలో మూసీ నదిని పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.మెరుగైన కనెక్టివిటీ కోసం. .రవాణా అభివృద్ధి కోసం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్ -2 కు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. 201 కిలోమీటర్ల దక్షిణ రీజినల్ రింగ్ రోడ్డు చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు నిర్మించి హైదరాబాద్‌పై ట్రాఫిక్ ఒత్తిడి లేకుండా చేయడం కూడా ఇందులో భాగమే. ఆర్ఆర్ఆర్ లోపల చిన్నపా టి నూతన నగరాల నిర్మాణాలు చేపట్టాలని రేవంత్ సర్కార్ ఈ విజన్‌లో భాగంగా లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించవచ్చని, తద్వారా తెలంగాణను 3 మిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు.

### పాశమైలారం ప్రమాదానికి కారణం ఇదే

# తేల్చేసిన అధికారులు

**సంగారెడ్డి, జూన్ 30:** జిల్లాలోని పఠాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో ప్రమాదానికి అసలు కారణం ఏంటో తేల్చారు అధికారులు. ఈ ప్రమాదం రియాక్టర్ పేలడం వల్ల కాదని.. వేడి గాలి అధిక ఒత్తిడి వల్లే భారీ పేలుడు సంభవించిందని నిర్ధారించారు. పరిశ్రమలో మైక్రో సెల్యులస్ పౌడర్ తయారు చేస్తున్న క్రమంలో బాయిలర్ నుంచి వచ్చే వేడి గాలికి పైప్ లైన్ వ్యవస్థలో ఆటంకాలు ఏర్పడినప్పుడు పేలుడు సంభవించినట్లు తెలిపారు. వేడి గాలి తాకిడికి భవనం కుప్పకూలిందన్నారు. పేలుడు ధాటికి గోడలు బద్దలై పరిశ్రమలోకి వస్తున్న ప్లాంట్ ఇన్‌చార్జ్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. భవన శకలాలు చుట్టుపక్కల పరిశ్రమలోకి దూసుకెళ్లాయన్నారు. పరిశ్రమలో రియాక్టర్లు భద్రంగానే ఉన్నట్లు అధికారులు తేల్చారు. కాగా.. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి



కెమికల్స్ పరిశ్రమలో జరిగిన ప్రమా దంలో దాదాపు 12 మంది కార్మికులు ప్రాణా లు కోల్పోయారు. తీవ్ర గాయాలతో అనేక మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.. మదీనాగూడ ప్రణామ్ హాస్పిటల్‌కు చేరుకున్నారు. చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి పరామర్శించారు. అలాగే కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.

ప్రమాదంపై ఫైర్ డీజీ ఏమన్నారంటే..అలాగే ఈ ప్రమాదంపై ఫైర్ డీజీ నాగిరెడ్డి ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. సిగాచి పరిశ్రమలో ఉదయం 9:38 గంటలకు బ్లాస్టింగ్ జరిగిందన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైజ్ సెల్యులోజ్ అనే మెటీరియల్ తయారు చేస్తారన్నారు. డ్రయింగ్ యూనిట్, ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు పరిశ్రమలో ప్రధానంగా ఉంటాయని తెలిపారు. ఈ రెండు యూనిట్‌లలో ఏదో ఒక చోట సమస్య వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో ఉన్న కార్మికుల సంఖ్యపై స్పష్టత లేదన్నారు. 35 మంది కార్మికులు క్షతగాత్రులు అయ్యారని.. 12 మంది చనిపోయారని వెల్లడించారు. సమాచరం అందిన నిమిషం లోపే ప్రమాద స్థలికి చేరుకున్నామని.. సాయంత్రం వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని ఫైర్ డీజీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

### ఇదీ గురుకులాల్లోని దుస్థితి



**హైదరాబాద్.** పాఠశాలల తరగతులు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఇవ్వనేలేదు.. కొన్నిచోట్ల టీచర్లే లేరు.. మరికొన్నిచోట్ల బుక్కులు లేవు.. యూనిఫాం అందనూ లేదు.. ఫలితంగా గురుకులాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో కాంగ్రెస్ మరో హామీ అటకెక్కింది. విద్యాసంవత్సరం ఆరంభం నాటికే విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందిస్తామన్న హామీ అమలుకు నోచలేదు. సర్కారు నిర్లక్ష్యంతో ఏడాదిన్నర కాలంలో గురుకులాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నిరుటితోపాటు ఈ ఏడాది యూనిఫాం కూడా అందించలేదు.

### ఎంపీ ఈటల రాజేందర్

# ఆన్ ఫైర్

**హైదరాబాద్.** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. హైడ్రా కూల్చివేతలపై ఇదివరకే ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆయన.. మరోసారి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల కూల్చివేతలను టార్గెట్ చేస్తూ కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ (సోమవారం) జవహర్ నగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. పేదల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నించారు. '30, 60 గజాల్లో ఇళ్లు కట్టుకునేవాడు పేదవాడా? ధనవంతుడా? మూరు?లారా..' అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన బంజారా హిల్స్‌లో రూ.50 కోట్లు, రూ.60 కోట్లు, రూ.100 కోట్ల విలువైన భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. ఆ భూములను రిజిస్టర్ చేయడానికి జీవో నెం.58, 59 తీసుకొచ్చారని గుర్తు చేశారు. 'వాటిని రిజిస్టర్ చేయడానికి జీవో నెం.58, 59 తీసుకొచ్చారు కదరా నాలిలిలి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు



చేశారు. పేదల జీవితాలతో చెలగాటమాడితే ఏం రాదని.. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని వారి శాపం తప్పక తగులు తుందని ఈటల హెచ్చరించారు. లంచాలు ఇవ్వకపోతే ఇళ్లను గద్దల్లా వాలి కూల్చేస్తు న్నారని ఆరోపించారు. ఇకనైనా నిరుపేదల విషయంలో ప్రభుత్వం పిచ్చి వేషాలు మానే యాలని, లేకపోతే భారీ ఉద్యమాన్ని చేపడ తామని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఈ కూల్చివేతలు పేదల హక్కులను ఉల్లంఘించడమేనని వెంటనే వాటిని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ బీజేపీ చీఫ్‌గా

## రాంచందర్ రావు ఎంపిక వెనుక వ్యూహమేంటి



**హైదరాబాద్.** తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరో తెలిసిపోయింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థానంలో ఎన్. రాంచందర్ రావు తెలంగాణలో కమల దళానికి సారథిగా నియమితులు కానున్నారు. అధ్యక్ష పదవి కోసం రాంచందర్ రావు ఒక్కరే నామినేషన్ వేస్తుండటంతో.. పార్టీ చీఫ్‌గా ఆయన బాధ్యతలు చేపట్టడం ఇక లాంఛనమే. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాంచందర్ రావుతోపాటు బీసీ సామాజికవర్గానికి చెందిన ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ పేర్లు బలంగా వినిపించాయి. అయితే చివరకు అధిష్టానం రాంచందర్ రావు వైపు మొగ్గింది.కిషన్ రెడ్డి కంటే ముందు తెలంగాణ అధ్యక్షుడిగా బీసీ సామాజికవర్గానికి చెందిన బండి సంజయ్ వ్యవహరించారు. ఆయన నాయకత్వంలో పార్టీ తెలంగాణలో బాగా పుంజుకుంది. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు అనూహ్యంగా ఆయన స్థానంలో కిషన్ రెడ్డికి పగ్గాలు అప్పగించారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎక్కువ కావడంతో.. మరోసారి బీసీ నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తారని చాలా మంది భావించారు. కానీ ఆరెస్సెస్ అండదండలు పుష్కలంగా ఉన్న రాంచందర్ రావును ఆ పదవి వరించింది. ఏపీలోనూ మొదటి నుంచి బీజేపీతోనే ఉన్న మాధవ్‌కు ఆ పార్టీ పగ్గాలు దక్కుతుండటం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం .బీజేపీ అధినాయ కత్వం ఓ వ్యూహం ప్రకారమే రాంచందర్ రావును తెలంగాణ పార్టీ సారథిగా నియమిం చినట్లు తెలుస్తోంది. రాంచందర్ రావు మొదటి నుంచి బీజేపీతోనే ఉన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే ఆయన ఆరెస్సెస్, ఏబీవీపీల్లో పని చేశారు. బీజేవైఎం, లీగల్ సెల్‌ల నుంచి ఆయన నాయకుడిగా ఎదిగారు. న్యాయవాది అయిన రాంచందర్ రావు గతంలో హైదరా బాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగానూ పని చేశారు. గెలుపోటములకు అతీతంగా ఆయన పార్టీ పట్ల అంకితభావంతో పని చేశారు. బీజేపీ అధిష్టానానికి నమ్మకస్తుడు కావడంతోపాటు సౌమ్యుడైన ఆయనకు ఎవరితోనూ ఆయనకు విబేధాలు లేవు. క్షేత్ర స్థాయి కార్యకర్తల దగ్గర్నుంచి అత్యున్నత స్థాయి నేతల వరకు అందరితోనూ ఆయనకు మంచి పరిచయాలు ఉన్నాయి.తెలంగాణ రాజకీయాల పట్ల బీజేపీ గత కొంత కాలంగా ఆచితూచి వ్యవహ స్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దూకుడుగా వ్యవహరించే నేతల కంటే.. వివాద రహితుడు, అందరిని కలుపుకొని పోయే మన స్తత్వం ఉన్న రాంచందర్ రావును ఎంపిక చేయడమే బెటర్ అనే అభిప్రాయానికి కమల నాథులు వచ్చారట. అధినాయకత్వం ప్రాధాన్యాలను అర్థం చేసుకుంటూ, క్షేత్ర స్థాయిలో పార్టీ బలం పెంచేలా కృషి చేస్తూ.. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసే చాణక్యం, నేర్పు రాంచందర్ రావుకు ఉన్నాయని ఆయన్ను చాలా కాలంగా దగ్గర్నుంచి చూసినవారు చెబుతున్న మాట.

# సిగాచి ఫార్మా ప్రమాదంపై

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి

**సంగారెడ్డి జిల్లా** పాశమైలారంలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతులకు తన సంతాపం ప్రకటించారు. మృతుల సంఖ్య ఇంకా పెరగనున్నదనే వార్తలు వినపడుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.ప్రమాదానికి కారణాలపై విచారణ జరిపించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నా



రు. చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఈ మూడు జిల్లాల్లో భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ విభాగం..!

**హైదరాబాద్.** తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఐఎండీ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. ఇక గడిచిన 24 గంటల్లో కుమ్రంభీం, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జయశంకర్, సిద్దిపేట, వరంగల్, ములుగు, జనగాం, ఖమ్మం, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.



# అమరావతిలో క్వాంటమ్ పార్క్

## ఏపీని టెక్ హబ్‌గా చేస్తామన్నచంద్రబాబు

**అమరావతి** ఏపీని టెక్ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. విజయవాడలో సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ జరిగింది. కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామి కవేత్త లు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతా ధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్న ప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి సీఎంగా బాధ్య తలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను.



పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు .ప్రపంచస్థాయి నగరంగా అమరావతి ..అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూలై 01 2025

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుంది :

**-మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్**



**చేగుంట 30 మెదక్ టుడే న్యూస్ న్యూస్**

చేగుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో కే అజిత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఇన్ని సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా సేవలందించడమే కాకుండా, పిల్లలకు ఆర్థిక సాయం చేయడం కూడా చాలా సంతోషమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తగ్గించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, మండల విద్యాధికారి నీరజ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, వివిధ సంఘాల జిల్లా,మండల నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి , రాజగోపాల్ గౌడ్, వరాల నర్సింలు, విట్టల్ రెడ్డి, రంగా రెడ్డి, జనార్దన్ రెడ్డి,రావుల వెంకటేష్, మనోహర్ రావు, పెంటా గౌడ్ కృష్ణమూర్తి, నరసింహ రావు, బాల పోచయ్య తిరుపతి రెడ్డి, చల్లా రామకృష్ణ పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి.

**- పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**





**మెదక్ జూన్ 30 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అధికారులకు ఆదేశించారు.ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా డి డబ్ల్యు ఓ హైమావతి మెదక్ ఆర్డిఓ . రమాదేవి సురేష్ బాబు డి పి ఓ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి ఉప్పలయ్య మరియు తూప్రాన్ డివిజన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి జ్ఞానజ్యోతి మరియు డి సి పి ఓ కరుణ శ్రీ మరియు లేబర్ డిపార్ట్మెంట్ నుండి సత్యంధ్ర ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి



**రాజన్న సిరిసిల్ల జిల్లా** నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) అన్నారు.సోమవారం ఇందిరమ్మ కాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన దోమల హారతి - రాజుకి పది హేడు వేల అయిదు వందల రూపాయల సియంఆర్ ఎఫ్ చెక్కును, లబ్ధిరాలికి స్థానిక నాయకులతో కలిసి అందచేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు, ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కె కె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ)కి దోమల హారతి - రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, బల్ల లక్ష్మీపతి, అంబటి అంజయ్య, వేముల రాజశేఖర్, కర్ర నరేష్, దూస సత్తయ్య, గ్రామ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఆడిగొప్పుల యమున, మందాటి శారద, దీకొండా జ్యోతి, బైరీ మౌనిక, కనుకుంట్ల రేణవ్వ, గుడ్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఇంటిని తగలబెట్టిన తమ్ముడికి ఐదేళ్ల జైలు శిక్ష



**తంగళ్లపల్లి జూన్ 30 :** తమ్ముడి చేతిలో తగలబడిన అన్న ఇంటి కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి లక్ష్మణ చారి సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు.తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాల నరసయ్య తన భార్యతో కలిసి నివాసం ఉండేవాడని . అతనికి తన తమ్ముడు మల్లయ్యతో భూ వివాదాలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న మల్లయ్య, 2019 జూన్ 12న రాత్రి 11 గంటల సమయంలో నరసయ్య ఇంటికి నిప్పంటించాడు.ఈ ఘటనపై నరసయ్య తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శేఖర్ కేసు నమోదు చేసి మల్లయ్యను రిమాండ్‌కు తరలించారు.అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసును ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీ ప్రసాద్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్సై నాయుడు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్,కానిస్టేబుల్లు నవీన్, రాజేందర్ లు ఎనిమిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. సాక్ష్యాలను పరిశీలించిన జడ్జి నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పి ఎస్.మహేందర్



**మెదక్ జూన్ 30 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సోమవారంరోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

# ప్రైవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకొని డి ఈ ఓ ను సస్పెండ్ చేయాలి

**- సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**
**లిఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి**

**- అధిక ఫీజులు తీసుకుంటున్న పలు ప్రైవేట్ స్కూల్స్**

**- యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ ఆరోపించారు**



**మెదక్ జూన్ 30 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ నగేష్ కి వినతి పత్రం సమర్పించి మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ స్కూల్స్ సర్వే చేయడం జరిగిందని పర్మిషన్ లేకుండా బ్యాగులు, నోట్స్, యూనిఫామ్స్ అమ్ముతున్నారని ఆయన అన్నారు కనీసం విద్యార్థులు ఆడుకోలేని ఆట స్థలం లేని స్కూల్స్ చాలా వున్నాయని అన్నారు. జిల్లాలో రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్, పెద్ద శంకరం పేట్ మండలాలలో విచ్చలవిడిగా ప్రైవేట్ స్కూల్స్ ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. సిద్ధార్థ స్కూల్ యజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. డి ఈ ఓ స్పందన ఎక్కడ లేదని అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు అభిలాష్ పాల్గొన్నారు

# మెదక్ రవాణా శాఖ కార్యాలయంలో

**- ఏజెంట్లు, అధికారులకు నడుమ మధ్యవర్తిత్వం**

**- వారి ద్వారానే డబ్బు వసూళ్లు**

**- తెలిసినా పట్టించుకోని మెదక్ జిల్లా ఆర్టిఏ ఉన్నతాధికారులు**



**మెదక్ జూన్ 30 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

లైసెన్సుల జారీ ఏజెంట్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక మెదక్ జిల్లా అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజ్ అధ్యక్షులు. ఎంఎస్ఎఫ్ నాయకులు సంజీవులు లక్ష్మణ్ రాములు వెంకటేశం డిమాండ్ చేస్తూ గత 15 సంవత్సరాల నుండి రవాణా శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది. పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రైవేట్ వ్యక్తులే అధికారులుగా చలామణి అవుతూ విధులు నిర్వర్తిస్తున్న తీరు విస్తుగొల్పుతోంది. వారి చేతుల్లోనే కీలక ఫైళ్లు, వాటిపై నెంబర్ల బార్కోడ్ ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు లాగిన్ ఐడీ, పాస్ వర్డ్ కూడా ఉండటం ఇందుకు నిదర్శం. రవాణా శాఖలో కొందరు అధికారులు బినామీ వ్యక్తులను నియమిం చుకుని వారి ద్వారానే ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు ఉన్నతమైన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు ఏళ్ల తరబడిగా ఈ అక్రమ లైసెన్స్ జారీ కొనసాగుతున్నప్ప టికీ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంపై కమిషన్ల కక్కుర్తి కారణంగానే జాప్యం జరుగుతుందని అన్నారు ఆర్టిఏ బినామీ వారి కనుసన్నల్లోనే ఇదంతా ఇంత అవినీతి జరుగుతుంటే గత ఫిర్యాదులపై నియంత్రించకపోవడం పై జిల్లా కలెక్టర్ గారికి ఈరోజు ప్రజావాణిలో మరొకసారి ఫిర్యాదు చేయడం జరిగింది రెడ్డి దళారుల కారణంగానే అనధికారికంగా బినామీ ఏజెంట్లు ఇచ్చే లైసెన్సుల.కు. నకిలీ హెూనోఫైడ్ ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి జతపరుస్తున్నారు ఆధారాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ద్వారా నిరుద్యోగ జీవితాలు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్న జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదన్నారు పూర్తిగా లైసెన్సుల ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలని ఇప్పటికైనా గుర్తుతెలియని వారు లైసె న్స్ కార్యకపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులతో విధులు నిర్వహిస్తున్న కారణమైన కారకులైన జిల్లా రవాణా అధికారులపై వీరికి అండగా నిలిచే నకిలీ స్టడీ సర్టిఫికెట్లు సృష్టించేవ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు అనంతరం డిమాండ్ చేశారు ఇకనైనా యువత తన డ్రైవింగ్ లైసెన్స్ విధానాల పట్ల పూర్తి అవగాహన ప్రభుత్వ ద్వారా పరచాలన్నారు ఎవరికి అవగాహన లేని కారణంగానే మెదక్ రవాణా శాఖ కార్యాలయాల్లో అవినీతి నిలయంగా మారింది ఇకనైనా అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా ద్వారా ఎన్ని సంస్కరణలు తీసుకువస్తున్నా అధికారుల లంచాల వసూళ్ల పనితీరు మారడం లేదన్నారు అవినీతిని అంతకంతకూ ప్రోత్సహించే కార్యాలయ సిబ్బందిని గుర్తించాలన్నారు ఇకనైనా బినామీ ఏజెంట్ల వ్యవస్థను నియంత్రించకుంటే నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల పట్ల లారీలు ఇతర వాహనాలను ద్వారా పొందే ఫిట్నెస్ సర్టిఫికెట్లు లైసెన్లను పూర్తిస్థాయిలో గుర్తించాలన్నారు అనధికారికంగా లైసెన్సులు ఇచ్చే బ్రోకర్లపై నిబంధనల నియంత్రణ లేకపోవడం వలన ఏజెంట్ల సిబ్బంది విచ్చలవిడిగా చెలరేగుతున్నారు.

# కుల దుహంకారణ, సమాజానికి సవాళ్లు,

**- ఆర్ ఐ సంతోష్ కుమార్**



**చేగుంట జూన్ 30 మెదక్ టుడే న్యూస్**

మెదక్ జిల్లా, చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో సోమవారం నాడు చేగుంట మండల్ ఆర్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ అవగాహన సదస్సు పులిమామిడి గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఆర్ఐ సంతోష్ కుమార్, మరియు ఎస్సీ హాస్టల్ వార్డెన్ కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన దేవుని గుడిలోనికి రాకుండా అడ్డుపడిన వారి పైన ఎస్సీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయలు నగదు అందిస్తారు మరియు, పై చదువుల కొరకు విదేశాలకు వెళ్లాలంటే ఆర్థికస్తోమత లేకపోతే వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందజేయడం జరుగుతుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఆర్ఐ సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్సై బిక్య నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఎస్సి కులానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు.


# స్కావెంజర్ల, అటెండర్ ల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**చేగుంట జూన్ 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్స్ గా మరియు అటెండర్ లుగా పనిచేయుటకు ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించనైనది. ఈ స్కావెంజర్స్ నియామకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే అలాగే అటెండర్ గా నియామకానికి పదవ తరగతి అర్హత కలిగిన మహిళలు ఎవరైనా సరే దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 05/07/2025 లోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యాజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించ వలసిన నెంబర్ 7660931789.

# బస్సుకు ఆటో డీ ఇద్దరు మృతి



**మెదక్.. రూలర్ జూన్ 30 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

వేగం ఇద్దరిని బలిగొంది.. ముందుగా వెళ్తున్న బైక్ ను ఓవర్ టెక్ చేసేందుకు వెళ్లగా ఆర్టీసీ బస్ ను ఆటో ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. ఈ విషాదకర ఘటన మెదక్ మండలం మంబోజి పల్లి శివారులోని ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు కోల్చారం మండలం పోతన్ శెట్టి పల్లికి చెందిన శ్రీకాంత్ 26 సంవత్సరాలు కౌడిపల్లికి చెందిన నరేష్ 25 సంవత్సరాలు ఇద్దరు ఆటోలో మెదక్ వస్తున్నారు. ఆటో (టి జి 35 టి 1832) ఆటో నడుపుతున్న శ్రీకాంత్ ఎన్ ఎస్ ఎఫ్ వద్ద ముందుగా వెళు న్న బైక్ ను ఓవర్ టెక్ చేసేందుకు ఆటో వేగం పెంచి నడిపాడు. కానీ ముందుగా వస్తున్న ఆర్టీసీ బస్ (టీఎస్ 35 టి 3999)ను చూడకపోవడంతో దాన్ని ఢీ కొట్టాడు.రెండు వాహనాలు వేగంగా ఉండడంతో ఆటో బస్ ను ఢీ కొట్టి నుజ్జునుజ్జు అయింది. అందులో ఉన్న శ్రీకాంత్, నరేశ్ లు అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను మెదక్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. వేగం మూలంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు

# తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దింది కేసీఆర్ ఏ

**గోదావరిఖని,జూన్30**
పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతి సాధించిందని, అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలను అగం చేస్తుందని, తెలంగాణకు తొలి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పెద్దంపెట గ్రామంలో శనివారం తెలంగాణకు కేసీఆర్ పాలన శ్రీరామ రక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం కోరు కంటి మాట్లాడుతూ... అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెం టీలు అమలు చేయడం పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆగం పట్టిస్తుందని విమర్శించారు. ఇప్పటి దాకా ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రోజుకో నాటకం ఆడుతున్నదని విమర్శించారు. పదేళ్లలో అద్భుత రాష్ట్రంగా




మార్చిన ఘనత కేసీఆర్‌దన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం నింపింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. వృద్ధ, వికాలంగుల, వితంతువులకు అండగా కేసీఆర్ అండగా నిలిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసాతో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే స్థానిక సమరంలో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పేం దుకు వేచి చూస్తున్నారని, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సమరంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు గులాబీ సైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వస్తే ఆరు గ్యారెంటీల పై నిలదియలన్నారు. అంతర్గాం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కోల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసీ నారాయణ, మాజీ ఎంపిటిసి శరణ్య మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ప్రవీన్ , కృష్ణ, పోచం, సతీష్, రాజేష్, నాయకులు శ్రీనివాస్,మల్లయ్య, శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సరన్, రమేష్ గౌడ్,మహేష్ గౌడ్, మధుకర్, కోల స్వామి, మాటేటి,రవి,సాయి, విజేందర్ రెడ్డి, వీరయ్య గౌడ్, గంగయ్య, శ్రీనివాస్ గౌడ్, కనకయ్య,ఐలయ్య గౌడ్, పోచం, లింగయ్య, శంకర్, పోచం,రాజలింగు, రాజయ్య, సతీష్ పాల్గొన్నారు.

# డివిజన్ హద్దుల ఏర్పాట్ల పై గందరగోళం

**గోదావరిఖని,జూన్30** రామగుండం నగర పాలక సంస్థలోని 60 డివిజన్ల పునర్విభజనలకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 145 ద్వారా శనివారం రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు విడుదల చేయడంతో నగరంలో ఇటీవల విలీనమైన లింగాపూర్, వెంకటరావుపల్లి, ఎలుకలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలను కలిపి 60 డివిజన్లుగా విభజిస్తూ కేవలం హద్దులతో కూడిన తుది జాబితా అధికార పార్టీ నేతలకు అనుకూలంగానే విడుదల చేశారని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దుల ముసాయిదాకు తుది జాబితాకు మధ్య భారీ మార్పులు చోటు చేసుకున్నప్పటికీ తుది జాబితాలో అసలు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లకు చోటు ఇవ్వకపోవడం గమనార్హం అన్నారు. ఒక్కో డివిజన్ కు కేటాయించిన హద్దుల్లో పొందుపరిచిన ఇంటి నంబర్లు కాలనీల పేర్లను వెల్లడిస్తేనే 60 డివిజన్ల పైన స్పష్టత వస్తుందన్నారు. నగరంలో 60 డివిజన్ల విభజనపై తుది జాబితాలో డివిజన్ల హద్దులు మాత్రమే ఇవ్వడం గందరగోళం అయోమయానికి




దారితీస్తుందని, ఉత్తరం నుంచి తూర్పు, దక్షిణం, పడమర తిరిగి ఉత్తరానికి అద్దులు మాత్రమే ప్రకటించడంతో చాలామంది నగరవాసులు డివిజన్ల సరిహద్దులను బ్రౌన్డిష్ డివిజన్లను అంచన వేయలేకపోతున్నారని అన్నారు. డివిజన్ లో ఇంటి నంబర్లు ప్రకటిస్తేనే ఏ కాలనీ,తుది జాబితా పై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. అధికార పార్టీ నేతలకు అనుకూలంగా టౌన్ ప్లానింగ్ అధికారి అతి ఉత్సాహం ప్రదర్శించి, అధికారి కాకుండా అధికార పార్టీ నేతల లాగా వ్యవహరించారని ప్రధాన అధికారి కూడా అధికార పార్టీ నేతల మెప్పు కోసమే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి అధికారులు అధికార పార్టీ మెప్పు కోసమే పనిచేసే అధికారుల వల్ల రిజర్వేషన్కు భంగం కలిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పిదాలు చేస్తున్న అధికారులను ఈ ప్రాంతం నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలక సంస్థకు నూతన కమిషనర్ను నియమించాలని అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్న అధికారులను బదిలీ చేయాలని, లేనియెడల మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇలాంటి అధికారులు ఉంటే అధికార పార్టీ నేతలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ డివిజన్ల పునర్విభజనపై తుది జాబితాలో ఉత్తరం దక్షిణం తూర్పు పడమర హద్దులను కాకుండా ఇంటి నంబర్లను కాలనీలుగా ప్రకటించాలని, తప్పులు దొర్లినట్టు సమాచారం ఉందని, వాటిని ఏ విధంగా సవరిస్తారని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల డివిజన్ పూనర్ విభజన గందరగోళం సృష్టించిన తరుణంలో ఆశావాహులు హైకోర్టును ఆశ్రయిస్తారని హెచ్చరించారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

- **శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**గోదావరిఖని, జూన్ 30**
రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు,ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్



కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందినపోలీస్అధికారులకుటుంబసభ్యులు,పోలీస్‌సిబ్బందిపాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు

- **తమ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు**
- **కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించలి**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్, జూన్ 30**
సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల అమలు తోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ





ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,కాల్లపల్లి జానీ,తీర్మాల్ రావు, వెంకటరమణ రావు,గుజ్జేటి వెంకన్న, ఎర్రం రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, చిన్నయ్య,ఎంపీడీవో, పలువురు అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్.



**గోదావరిఖని,జూన్30,**
రామగుండం నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను, వినతులను స్వయంగా స్వీకరించి పరిష్కరిం చేందుకు తక్షణ చర్యలు ఎమ్మెల్యే ఎంఎస్ ఠాకూర్ చేపట్టారు. సోమవారం నియోజకవర్గంలోని ప్రజలు తమ క్యాంపు కార్యాలయంలో సమస్యలు వివరించేందుకు తరలిరాగా వారి సమస్యలు తెలుసుకొని ,వెంట వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు . ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారి మార్గాలు, అభివృద్ధి సమస్యలు, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలు, వివిధ అంశాలపై ప్రజలు ఎమ్మెల్యే వివరించగా వాటిపై తక్షణమే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్రజా సమస్యలు విని పరిష్కారానికి కృషి చేస్తానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ,మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు. ప్రతివారం ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉండి సమస్యలపరిష్కారం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచంద్రరావు ఎంపిక పట్ల హర్షం

**గోదావరిఖని,జూన్30,**
రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికపై బిజెపి సీనియర్ నాయకుడు క్యాతంవెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వివాదరహితుడు, సౌమ్యుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేయడం అర్షించదగిన విషయంగా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ ,సంగ్ పరివార్ క్షేత్రాలలో జాతీయవాదిగా పనిచేశాడని ,పార్టీ శ్రేణులు వారి నాయకత్వంలో ముందుకెళ్తుందని ఆశిస్తూ రాంచందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# జల' హొయ జలపాతాలకు జలకళ

**ఆదిలాబాద్** వందల మీటర్ల నుంచి ఎగిసిపడుతున్న వరద నీరు ఆదిలాబాద్ జిల్లాలోని జలపాతాలకు జలకళ ఉట్టిపడు తున్నది. స్థానికంగా వర్షం కురుస్తుండడం, ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండడంతో జలపాతాలు పోటెత్తుతున్నాయి. కుంటాల జలపాతంలోకి కడెం నుంచి వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతుండడంతో జలపాతం కళకళలాడుతున్నది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో సాసర్‌కుండ్ పరవళ్లు తొక్కుతున్నది. జలపాతం నిండుగా పారుతుండడంతో మహారాష్ట్రతోపాటు తెలంగాణ సరిహద్దు గ్రామాల ప్రజలు అందాలను వీక్షిస్తున్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్ల కల సాకారం చేస్తున్నారని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.





**మెదక్.. చిన్న శంకరం పేట మండలం జూన్ 30**
**మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో కొరివిల్లి గ్రామం,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కోరివిపల్లి తండా లో తండా ప్రజల అరధ్య ధ్యేవం సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, మెదక్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. రైతు పొలాలలో నాట్లు వేసే కూలీలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారు ఎప్పుడు పోశారు, విత్తనాలు ఎక్కడ కొన్నారు, వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులను సుదీర్ఘంగా వివరించారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందిస్తున్నామని ఎటువంటి కొరత లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లంబాడి గిరిజనులు సంత్ సేవాలాల్ ఆరాధ్య దైవంగా పూజిస్తారని వారి ఆశీస్సులు ఎప్పుడూ గిరిజనలపై ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# 12 సెల్ ఫోన్ల రికవరీ బాధితులకు అందజేత




**పాపన్నపేట,జూన్,30,మెదక్ టుడే న్యూస్:**
ఇటీవల పోగొట్టుకున్న 12 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఎవరైనా సెల్ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. ఇప్పటివరకు 283 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అయితే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ద్వారా వీటిని రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా పాపన్నపేట ఎస్సై రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ఫోన్లను పెద్ద ఎత్తున రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**గోదావరిఖని,జూన్30,**
జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ధర్మపురి, తుమ్మల రాజారెడ్డి, ఎం. రామ్మూర్తి, కే విశ్వనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న సింగరేణిలో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు కొత్త లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని,ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, బొగ్గు బావులను వేలం పాట ఆపి, సింగరేణికి అప్పగించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణిలో కొత్త గనులను కేటాయించాలని, సింగరేణిని వేలం ఆపి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్ ,ఐఎఫ్టియు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుచరులతో ఎయిర్పోర్టులో హరీష్ రెడ్డి



**గోదావరిఖని జూన్ 30**
అమెరికా నుండి హైదరాబాద్ కు వచ్చిన ఎన్ఆర్ఐ, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవసాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డికి ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్టులో తన అనుచరులతో హరీష్ రెడ్డి ముచ్చటించారు. కింది స్థాయి నుంచి వచ్చిన దళిత నాయకున్నీ అని చెప్పుకునే, మహంకాళి స్వామి ఎంతమంది దళితులకు ఈ 30 ఏళ్ల నుంచి రామగుండంలో ఎంత సహాయాన్ని అందించాడో తెలుపాలన్నారు. ముందు అది చేసి తర్వాత నా గురించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామగుండం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నరాణి, కేసులకు గాని ఈ బెదిరింపు చర్యలకు గాని, దేనికి భయపడేది లేదన్నారు. గోదావరిఖని నడి చౌరస్తాలో నిలబడి ప్రశ్నించడమే నా లక్ష్యం అని, పెద్దది, చిన్న చిన్న వ్యక్తులకు నన్ను మానసికంగా దెబ్బతీసే చర్యలకు పాల్పడే చిన్న స్థాయి నాయకులను నేను పట్టించుకోననీ అన్నారు. నా లక్ష్యం వైపే నేను దూసుకెళ్తానని, ప్రజలకు మంచి జరగడం కోసం ఎంత దూరమైనా వెళ్తానని, ఎవరినైనా ఎదిరిస్తానని స్పష్టం చేశారు. దళితున్ని కాబట్టి నన్ను ఓరవడం లేదని ఆయన అంటున్నాడని, కానీ గడిచిన నాలుగేళ్లలో నా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది దళితులకు నేను సాయం చేశానని, ఎంతమంది దళితుల ఇళ్లలో నన్ను ఇంటికి పెద్దన్నగా భావిస్తున్నారో మొదట స్వామి రామగుండం నియోజకవర్గం అంతా తిరిగి తెలుసుకుంటే మంచిదనీ హితవుపలికారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూలై 01 2025

# 'అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలతో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలి'



**మధిర, :** మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల వల్ల తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేగ శ్రీనివాసరావు, మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వార్డుల వారీగా క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా పనులు చేపడు తున్నారన్నారు. పనుల్లో భాగంగా వార్డుల్లో సీసీ రోడ్లు తవ్వి రోజుల తరబడి గుంటలు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.దీని వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బం దులకు గురి అవుతున్నారని, స్కూళ్లకు వెళ్లే పిల్లలు బస్సుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళలో అత్యవస రంగా చికిత్స అవసరమైన వారికి ఎమర్జెన్సీ వెహికల్స్ రావడా నికి సమస్యగా ఏర్పడిం దన్నారు. ఈ కార్యక్ర మంలో యెన్నంశెట్టి అప్పారావు, వంకా యల పాటి నాగేశ్వరావు, దారావత్ మాదవి, చిదిరాల రాంబాబు, ఆళ్ల నాగబాబు, ఉమా మహేశ్వం రెడ్డి, కొత్తపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, జూన్ 30 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుం దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి నిధులు రూ.6.56 లక్షలతో నిర్మించిన మౌలిక వసతుల మరమ్మతు పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ అందించడంతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రణాళికయుతంగా ఆలోచించి ఆచరించాలన్నారు. ఏకాగ్రతతో చదివితే మరింత ముందుకు వెళ్లగలరని సూచించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, ఇన్‌చార్జి ఎంఈఓ అంబటి అంజయ్య, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, హెచ్ఎం ఇందిరాదేవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాయకులు బచ్చులపల్లి గంగాధర్ రావు, రెడ్డిపల్లి సాగర్, మిట్టపల్లి శివ, మర్రి రాజు, ఐతగోని నర్సింహ్మా, శేఖర్, ఐతగోని ఝాన్సీ, మేడి విజయ్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు లాక్కున్న ఇద్దరు యువకులు రిమాండ్



**కాచిగూడ, జూన్ 30 :** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి యువకులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం వెస్ట్ మారేడ్ పల్లి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు పెద్ది రాఘవేంద్రస్వామి అలియాస్ రాహుల్ (20)వృత్తిరీత్యా ఏసీ టెక్నీషియన్. నామాల గుండు ప్రాంతానికి చెందిన మురళి కుమారుడు దానకోండ్ల శశాంక్(19) వృత్తిరీత్యా ప్లాస్టిక్ కంపెనీలో సేల్స్ మెన్‌గా పని చేస్తున్నాడు.జూన్ 27వ తేదీ శుక్రవారం అంబర్‌పేటలోని బాపునగర్ ప్రాంతానికి చెందిన బానోతు సేవల్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఐదు మంది వ్యక్తులు కలిసి జమై ఉస్మానియా రైల్వే స్టేషన్ పట్టాలపైకి భానోతు సేవల్‌ను తీసుకెళ్లి బెదిరించి అతని వద్ద నుంచి రూ.3,000 రూపాయలు, ఖరీదైన సెల్ ఫోను దొంగిలించారు. బాధితుడు ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు సోమవారం ఇద్దరి దగ్గర ఖరీదైన సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు రైల్వే సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

# పేలుడులో సిగాచి వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ మృతి

**సంగారెడ్డి జిల్లా** లోని పాశమైలారం సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోగా.. 30 మందికిపైగా గాయపడ్డారు. పేలుడు ధాటికి మూడంస్తుల భవనం కుప్పకూలగా.. శిథిలాల్లో మరికొందరు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఘటన జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 108 మంది కార్మికులు ఉన్నారని సమాచారం. గాయపడ్డ కార్మికుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కార్మికులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ పేలుడులో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ సైతం మృతి చెందారు. ఆయన ప్లాంట్‌లోకి వచ్చిన సమయంలోనే రియాక్టర్ పేలుడు సంభవించినట్లు తెలుస్తున్నది. ప్రమాదం ధాటికి ఆయన కారు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ పరిశీలించారు.పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. అధికంగా పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేరస్తుందని చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని.. ఘటన జరిగిన తర్వాత అధికారులంతా వేగంగా స్పందించారన్నారు. ప్రమాదానికి కారణాలు ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు. కంపెనీలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారవుతోందని.. గత 40 ఏళ్లుగా సంస్థ పని చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం రియాక్టర్ పేలుడు సంభవించింది. ఆ తర్వాత పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులు గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో భవనానికి పగుళ్లు వచ్చాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా సిబ్బందిని మోహరించారు.వైస్ ప్రెసిడెంట్ మృతితో కార్మికుల గుర్తింపులో ఆలస్యం జరుగుతున్నది. పరిశ్రమలో అత్యధికులు బిహార్, ఒడిశాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. ముగ్గురు కాంట్రాక్టర్ల ద్వారా రోజువారీ పనులకు కార్మికులు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పరిశ్రమ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటనా స్థలానికి కార్మికుల కుటుంబ సభ్యులు చేరుకున్నారు. తమ వారి ఆచూకీ చెప్పాలంటూ కార్మికుల కుటుంబాలు ఆందోళన చేస్తున్నాయి. పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు కుటుంబాలు యత్నించగా.. పోలీసులు అడ్డుకొని వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికుల కుటుంబీకుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మరో వైపు ఫ్యాక్టరీ వద్ద కార్మికుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.

# కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్



**హైదరాబాద్,:** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా ( చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ఫైర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఈరోజు (సోమవారం) కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# బిహార్ ఎన్నికల్లో మహా కూటమితో కలిసి మజ్లిస్ పోటీ.

**- మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ**



**హైదరాబాద్:** బీజేపీ, ఎన్‌డీఏ కూటమిని ఓడించేందుకు బిహార్ అసెంబ్లీకి ఈఏడాది చివరలో జరిగే ఎన్నికల్లో పొత్తుకు సంబంధించి మహా కూటమి(మహా ఘట్బంధన్) నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈసారిఎన్నికల్లో ఎన్‌డీఏను గద్దె దించే లక్ష్యంతో బిహార్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్‌ప్రణాళిక రూ పొందిస్తున్నారని పేర్కొన్నారు .బీజేపీ, ఎన్‌డీఏలను నియంత్రించేందుకు ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీతో కూడిన మహాకూటమితో కలిసి పోటీ చేయాలని యోచిస్తున్నట్టు వివరించారు. క్రియాశీల కార్యకర్తల బలం ఉన్న సీమాంచల్‌లో మజ్లిస్ పోటీ చేస్తోందని తెలిపారు. మహా కూటమి పార్టీలు ఎన్నికల్లో తమతో కలిసిరాని పక్షంలో బిహార్‌లోని అన్ని నియోజకవర్గాల్లో మజ్లిస్ అభ్యర్థులు పోటీ చేస్తారని ఒవైసీ స్పష్టం చేశారు.ఐదేళ్ల క్రితం బీజేపీ ఎన్‌డీఏను నియంత్రించేందుకు తాము తీవ్రంగా ప్రయత్నించామని గుర్తు చేశారు. బిహార్ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరిట ఓటర్ల జాబితా సవరణ తీరుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీమాంచల్ లాంటి ప్రాంతాల్లో వరద ముంపుతో అక్కడి నిరుపేదల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వలస వెళ్తారన్నారు. ఓట ర్ల జాబితా సవరణ పేరిట బర్త్ సర్టిఫికెట్, నివాస ధృవీకరణతో పాటు తలిదండ్రుల నివాస ధృవీకరణ పత్రాలు చూపాలంటే నిరు పేదలు ఎక్కడి నుంచి తీసుకొస్తారని ఆయన ప్రశ్నించారు. దీంతో వేలాది మంది నిరుపేదల పేర్లు ఓటర్ల జాబితాలో చేర్చక పోవ చ్చని, నిర ుపేదలు ఓటుహక్కు పొందలేరని ఒవైసీ ఆవేదన వ్యక్తం చేశారు.

# మా ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుంది : సిద్ధరామయ్య



**కర్ణాటక** ప్రభుత్వం లో అధికార కేంద్రం మారబోతోందని, సీఎం సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవిని వీడుతారని, ఆయన స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం కాబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారానికి సిద్ధరామయ్య ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. తమ ప్రభుత్వం ఐదేళ్లు రాయిలా పటిష్టంగా ఉంటుం దని ప్రకటించారు.తనకు, డీకే శివకుమార్‌కు మధ్య చీలికలు తెచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని, కానీ వారి ప్రయత్నాలు ఫలించే అవకాశం లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. సోమవారం మైసూరులో డీకే శివకుమార్‌తో కలిసి ప్రెస్ కాన్ఫ రెన్స్‌లో మాట్లాడారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని నిరూపించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ చేయిచేయి కలిపి పైకి లేపి చూపించారు.కాగా, డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయంతమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని నిరూపించే ప్రయత్నం చేశారు. చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు.డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య రాష్ట్రంలో అధికార కేంద్రం మార్పు ప్రచారానికి తెరదించే ప్రయత్నం చేశారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు. నవ వధువు బలవన్మరణం



**తమిళనాడు** అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు తాళలేక నవ వధువు బలవన్మరణానికి పాల్పడింది. భర్తతో సంతోషంగా గడపాల్సిన ఆమె.. పెళ్లైన రెండు నెలలకే తనువుచాలించింది. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుప్పూర్ కు చెందిన వస్త్ర వ్యాపారి అన్నాదురై కుమార్తె రిధన్య (27)కు, కవిన్ కుమార్ (28) అనే యువకుడితో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రిధన్య తల్లిదండ్రులు కట్నం కింద 100 సవర్ల (800 గ్రాములు) బంగారం, రూ.70 లక్షల విలువైన వోల్వో కారు ను ఇచ్చారు. అయితే, పెళ్లై అత్తారింటికి వెళ్లిన రిధన్యకు అదనపు కట్నం కోసం వేధింపులు మొదలయ్యాయి.భర్త, అత్తమామలు.. రిధన్యను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలు పెట్టారు. అత్తింటి వేధింపులు తాళలేక రిధన్య తనువు చాలించాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మొండిపాలయంలోని ఆలయానికి వెళుతున్నానని చెప్పి కారులో బయల్దేరింది. మార్గం మధ్యలో ఓ చోట కారు ఆపి.. అందులోనే పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. కారు చాలాసేపు అక్కడ ఆగి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కారులో రిధన్య మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.ఆత్మహత్యకు ముందు రిధన్య తన తండ్రికి వాట్సాప్‌లో ఏడు ఆడియో సందేశాలు పంపినట్లు గుర్తించారు. అందులో తన ఆవేదనను వెళ్లగక్కింది. వేధింపులను భరించలేకపోతున్నానని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపింది. ఈ మేరకు తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పింది. 'నన్ను కవిన్‌కి ఇచ్చి పెళ్లి చేయాలని వాళ్లు ముందే పథకం వేశారు. వాళ్లు పెట్టే మానసిక హింసను భరించలేకపోతున్నాను. ప్రతి ఒక్కరూ జీవితం అంటే అంతే.. సర్దుకుపోవాలనే చెబుతున్నారు. కానీ, నా బాధను ఎవరూ అర్థం చేసుకోవడం లేదు.నేను జీవితాంతం మీకు భారంగా ఉండాలనుకోవట్లేదు. నేను ఏ తప్పూ చేయలేదు. నాకు ఈ జీవితం నచ్చట్లేదు. అతను (భర్తను ఉద్దేశిస్తూ) నన్ను శారీరకంగా హింసిస్తుంటే.. అత్తమామలు మానసికంగా వేధిస్తున్నారు. ఇక నేను బతకలేను. నన్ను క్షమించండి నాన్నా' అంటూ తన ఆవేదనను తండ్రికి తెలియజేసింది. రిధన్య మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఆమె బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు రిధన్య భర్త, అత్తమామలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారిని విచారిస్తున్నారు.

# అబద్ధాలు చెప్పడం బీజేపీ జాతీయ విధానం : సంజయ్ రౌత్



**మహారాష్ట్ర** త్రిభాషా విధానంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదం కొనసాగుతోంది. పాఠశాలల్లో త్రిభాషా విధానాన్ని అమలు చేసేందుకు అధికారపక్షం ప్రయత్నాలు చేస్తుండగా.. తాము వ్యతిరేకమని ప్రతిపక్షాలు నిరసన ప్రదర్శనలకు దిగుతున్నాయి. ఈ క్రమంలో త్రిభాషా విధానంపై గతంలో మాషేల్కర్ కమిటీ ఇచ్చిన నివేదికకు యూబీటీ శివసేన పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపారని బీజేపీ ఆరోపించింది.అయితే బీజేపీ ఆరోపణలను యూబీటీ శివసేన ఎంపీ సంజయ్ రౌత్ తిప్పికొట్టారు. అబద్ధాలు మాట్లాడటం బీజేపీ జాతీయ విధానంగా మారిపోయిందని, మహారాష్ట్రలో వాళ్లు ఈ విధానంతోనే పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. మాషేల్కర్ కమిటీ నివేదికకు ఉద్ధవ్ థాకరే అంగీకారం తెలిపి ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలు బయటపెట్టవచ్చుగా అని మండిపడ్డారు.అసలు మాషేల్కర్ నివేదిక నాడు క్యాబినెట్ ముందుకు వచ్చిందా.. క్యాబినెట్‌లో దానిపై చర్చ జరిగిందా..? అని సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ఏదైనా జాతీయ విధానం రాష్ట్రం ముందుకు వచ్చినప్పుడు దానిపై చర్చ జరగడం అనేది చాలా ముఖ్యమని, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి అయిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఈ విషయం కూడా తెలియదా..? అని రౌత్ ప్రశ్నించారు.కాగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహారాష్ట్రలోని ప్రాథమిక పాఠశాలల్లో కూడా హిందీని ఒక బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ఫడ్నవీస్ సర్కారు ప్రయత్నిస్తోంది. అయితే ప్రాథమిక పాఠశాల స్థాయిలో హిందీని బలవంతంగా ఒక బోధనా భాషగా చేర్చడం కరెక్టు కాదని ప్రతిపక్ష శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నిరసనలకు దిగుతున్నాయి.

# కాంగ్రెస్ సభలో పాల్గొనడం తప్పుకాదు

**– డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయ్‌కాంత్**



**చెన్నై:** కాంగ్రెస్ నిర్వహించిన సభలో డీఎండీకే తరుపున సుధీశ్ పాల్గొనడం తప్పుకాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయ్‌కాంత్ పేర్కొన్నారు. కోవైలో ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... కృష్ణగిరిలో నష్టపోయిన మామిడి రైతులకు మద్దతుగా సోమవారం తన అధ్యక్షతన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందజేయాలని అప్పుడే రాష్ట్రం ప్రకాశవంతంగా ఉంటుందన్నారు. యేళ్ళ తరబడి కొనసాగుతున్న స్నేహం వల్లే తమ పార్టీ తరుపున సుధీశ్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, దీనికి రాజకీయాలతో ముడిపెట్టరాదన్నారు. 2026 జనవరి 9న కడలూరులో నిర్వహించనున్న డీఎండీకే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల పొత్తులపై నిర్ణయం ప్రకటిస్తామన్నారు.రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి ప్రాంతీయ పార్టీ నాయకత్వం వహించాల న్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే తరుపున ప్రజలకిచ్చిన హామీల్లో ఒకటి కూడా పూర్తిగా నెరవేర్చ లేదని, మత్తులో తూలుతున్న రాష్ట్రానికి మంచి జరగాలంటే ప్రభుత్వం మారాల్సిందేనని ప్రేమలత అభిప్రాయం వ్యక్తం చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..